# కన్నయ్య కథలు



యం.యస్. శాయిబాబు
(మోహన వంశీ)

# విషయసూచిక


| | |
|---|---|
| శ్రీకృష్ణజన్మాష్టమి | ....11 |
| కృష్ణలీల | ....16 |
| మాతృప్రేమ | ....20 |
| మాత కడిగిన పాదము | ....23 |
| త్రిలోక సంచారం | ....27 |
| వింత కోరిక | ....30 |
| పాత్రధారి-సూత్రధారి | ....32 |
| మచ్చల ఆవు | ....35 |
| నమ్మకం | ....38 |
| కుండల తాత | ....42 |
| అలంకరణ | ....49 |
| శ్రీకృష్ణలీల-ఆనందహేల | ....53 |
| దైవమిచ్చిన తీర్పు | ....56 |
| కర్మయోగి | ....60 |
| ఉత్తమభక్తుడు | ....63 |
| అనాథ | ....66 |
| మోహనవంశీ | ....70 |
| స్వధర్మం | ....73 |
| సృష్టిలో అందమైనది | ....76 |
| వెన్న మహిమ | ....80 |
| నిర్వికల్ప సమాధి | ....83 |
| కర్మల ఫలితం | ....87 |
| ఉత్తమమైన ప్రదేశం | ....90 |
| జై రాధేశ్యామ్ | ....94 |
| మురళీగానం | ....99 |
| అనుగ్రహం | ....102 |
| శ్రీకృష్ణతత్వమ్-స్థిరమైన చిత్తమ్ | ....106 |
| అసలైన బృందావనం | ....109 |
| అమ్మచాటు బిడ్డ | ....112 |
| ప్రథమస్థానం | ....114 |
| శాశ్వతమైన ఆనందం | ....118 |
| సృష్టికి అర్థం | ....121 |
| కర్మఫలితం | ....124 |
| జ్ఞానబోధ | ....128 |
| విశ్వరూపం | ....131 |

# శ్రీకృష్ణ జన్మాష్టమి

వ్రేపల్లె....!

బాలకృష్ణుడు నడయాడిన పుణ్యభూమి.

ప్రతిమట్టి రేణువూ చిన్నకృష్ణుని పాదస్పర్శతో పునీతమైన ధన్యభూమి. నిత్య కళ్యాణంలా వుండే ఆ గ్రామం, ఆ రోజున మరింత శోభాయమానంగా వుంది. ప్రతి ఇంటికీ పచ్చతోరణాలు వ్రేలాడుతున్నాయి. ఆవుపేడతో అలికిన ఇళ్ళు రంగవల్లికంతో సుందరంగా తీర్చివున్నాయి.

ప్రతి ఇంటిలోనూ పండుగ వాతావరణమే. అవును....ఆ రోజు పండుగే. చిన్ని కన్నయ్య పుట్టినరోజు.

మాత యశోదమ్మకు తీరికే లేకుండా పోయింది. హడావుడిగా తిరుగుతోంది. కొద్దిసేపు పాలుకాస్తోంది. మరొకసారి వెన్న తీస్తోంది. ఆరోజు చిన్నకృష్ణుని పుట్టిన రోజని గోవులకు ఎలా తెలిసిందో మరి... రెట్టింపు పాలను యిచ్చాయి. లేగదూడలు యినుముడించిన ఉత్సాహంతో గెంతుతూనే వున్నాయి. దొడ్లో వున్న పూలచెట్లు రోజూకంటే ఎక్కువ పూలతో తలలూపుతున్నాయి.

యశోద కృష్ణుని కోసం గదిలోకి తొంగిచూసింది. కనబడలేదు. పెరటిలోకి వచ్చింది. అక్కడాలేదు.

రోజూకంటే ఈరోజున చీకటితోనే కన్నయ్యను లేపింది. తలంటు పోసింది. క్రొత్త పట్టు వస్త్రాలు తొడిగింది.

ఆడుకుంటున్నాడులే అనుకుంది...యశోదమ్మ. ఇల్లంతా వెదికింది. ఎక్కడా లేదు.

"నాన్న...కన్నా! ఒరే కన్నయ్యా!" గొంతెత్తి అరుస్తూ వీధిలోకి వచ్చింది. అక్కడా కనబడలేదు. తన వరాల మూట. గారాల పట్టి. ముద్దుల కొడుకు....ఏడీ!? ఎక్కడి కెళ్ళాడు?!

వెదుకుతూ తిరుగుతోంది. తిరుగుతూ వెదుకుతోంది. ఎదురుగా వస్తున్నవారిని అడుగుతోంది. ప్రక్కనుండి వెళ్ళేవారిని ప్రశ్నిస్తోంది. ప్రతి యిల్లూ గాలిస్తోంది. ప్రతిసందూ తిరుగుతోంది.

ఎవ్వరూ– కన్నయ్య కనబడ్డాడని చెప్పలేదు. ఎక్కడా కృష్ణుని జాడ లేదు.

'ఎక్కడికి వెళ్ళావురా బాబూ!?' మనసులో వేదన బయల్దేరింది. కంగారు పడసాగింది.

బాలకృష్ణుడు, చిన్నికన్న, వెన్నదొంగ, తనకొంగు పట్టుకు తిరిగే అమ్మచాటు బిడ్డ.... ఏడి? ఎక్కడా కనబడడేంటి?!

దుఃఖం వస్తోంది యశోదమ్మకు. తనప్రమేయం లేకుండానే పాదాలు ఆమెను ఎటో తీసుకువెళుతున్నాయి. పిచ్చిదానిలా నడుస్తూ వెళుతోంది.

క్షణాలు దొర్లాయి. ఘడియలుమారాయి. కాలం కరిగిపోతోంది. కృష్ణుడు కనబడలేదు.

ఎంతదూరం నడిచిందో యశోదమ్మ. చివరకు నడవలేక ఒకచెట్టు క్రింద కూర్చుంది. నీరసం వస్తోంది. మగతగా కళ్ళు మూసుకుంది. నిద్ర పట్టేసింది.

"నా కోసం అంతగా ఎందుకమ్మా వెదుకుతున్నావ్!?" ఎదురుగా బాలకృష్ణుడు నిలబడి అడిగాడు... యశోదమాతను.

ఉలిక్కిపడి లేచింది యశోద. కృష్ణుడులేడు. నిట్టూర్చింది.

"నారాయణ! నారాయణ!!" నారదుని ఆగమన సంకేతం అది.

యశోదకు ప్రాణం లేచివచ్చింది. నీళ్ళల్లో మునిగిపోతున్న వ్యక్తికి గట్టి ఆధారం దొరికినట్లయింది.

మెల్లగా లేచి నారదులకు ఎదురు వెళ్ళింది.

"నమస్కారం మహర్షీ" అంది యశోద.

"నమస్కారం మాతా!" అంటూ, ఆమె వంక ఆశ్చర్యంగా చూసాడు నారదుడు.

"స్వామీ! ఉదయం నుండి మాకన్నయ్య కనబడటంలేదు. వెదుకుతూ ఇలావచ్చాను" అంది యశోద.

"ఏమిటి తల్లీ?! వ్రేపల్లెను వదలి ఇక్కడ వెదుకుతున్నావా?!" ఆశ్చర్యంగా అడిగాడు నారదుడు.

యశోద అయోమయంగా నారదుని వంక చూసింది. వ్రేపల్లెను వదలి రావటమేమిటి? తాను వ్రేపల్లెలోనేగా వెదుకుతోంది! చుట్టూ చూసింది.... యశోద.

"మాతా! మీరిప్పుడు నిలబడిన ప్రదేశం వ్రేపల్లెకు చాలా దూరంలో వుంది" చెప్పాడు నారదుడు.

యశోద మాట్లాడలేదు. కన్నయ్యను వెదికే తొందరలో తాను ఇంతదూరం వచ్చేసిందా!? ఏమో!!

"బాలకృష్ణుని గురించి నువ్వొక్కదానివే కంగారు పడుతున్నావు ఎందుకమ్మా!? మీ కన్నయ్య వ్రేపల్లెలోనే వుండి వుంటాడు" అన్నాడు నారదుడు.

యశోద ఆలోచనలో పడింది. నిజమే. తనవెనుక ఎవ్వరూ రాలేదేమిటి?! తనకన్నయ్య అక్కడే వున్నాడా!? ఏమిటో- ఏమీ అర్థం కావటంలేదు.

# మాత కడిగిన పాదము

వ్రేపల్లె. చక్కని ప్రకృతి.

ఆరువసంతాల అందాల బాలుడు– పచ్చని పట్టు వస్త్రం, నల్లని దేహం, కస్తూరితిలకం, జుట్టుముడి, నెమలికన్ను, చేతిలో వంశీ.

ఇంటి నుండి బయల్దేరాడు.... అడుగులో అడుగు వేసుకుంటూ.

తల్లి యశోద చూడనే చూసింది. "మనింట్లో వెన్నవుంది కదరాకన్నా" అంది.

"నేను బయటకు వెళితే వెన్నదొంగ తనానికేనా!?" బుంగమూతి పెట్టి అన్నాడు బాలకృష్ణుడు.

యశోద నవ్వుకుంది. మురిపెంగా చూసింది పుత్రుని వంక. లోపలికి నడిచింది.

కృష్ణుడు కూడా నవ్వుకున్నాడు. తల్లివంక చూసాడు. బయటకు నడిచాడు.

కొద్దిసేపటికి కృష్ణుని మిత్రులందరూ యశోద ఇంటికి వచ్చారు.

"కన్నయ్యఏడి?" అడిగారు.

"అదేమిటర్రా!? కన్నయ్య మీ దగ్గరకు రాలేదా?!" ఆశ్చర్యంగా అడిగింది యశోదా మాత.

"ఊహూ!" ముక్తకంఠంతో అన్నారు మిత్రులు.

"ఊరి బయట ఖాళీ స్థలంలో చూసారా!?" అడిగింది యశోద.

"చూసాం....లేదు" అన్నారు మిత్రులు.

"ఉత్తరం దిక్కున వున్న మర్రిమాను క్రింద చూశారా?!" ఆదుర్దాగా అడిగింది యశోద.

"మేం అన్నిచోట్లా చూసిన తరువాతనే మీ ఇంటికి వచ్చాం" చెప్పారు మిత్రులు.

"పాపిష్టిదాన్ని. కన్నయ్య బయటకు వెళుతుంటే ఆపి, మధ్యలో మాట్లాడాను. అలా ఆపకుండా వున్నాపోయేది. అని... "అయినా ఎక్కడికి వెళ్ళివుంటాడు?" అని మనసులో అనుకుంటూ.... అయోమయానికి గురైంది యశోద.

గబ, గబా లేచి, వడి, వడిగా నడుచుకుంటూ వెదకటానికి బయలుదేరింది. తల్లి మనస్సు.... వూరుకుంటుందా మరి!?

ఎదురుగా వస్తున్నాడు నందుడు. యశోదను గమనించాడు. ఆమె ముఖకవళికలను చూసి, కీడును శంకించాడు.

"మన కన్నయ్య కనబడటంలేదండీ!" చెప్పి భోరున ఏడ్చింది నిర్విణ్ణుడయ్యాడు నందుడు.

"అసలేం జరిగింది!?" అడిగాడు. క్లుప్తంగా వివరించింది యశోద.

"వాడిని బయటకెందుకు వెళ్ళనిచ్చావు? అసలే రాక్షసులు వాడికోసం తిరుగుతున్నారని తెలుసుకదా!" కొద్దిగా విసుగ్గా అన్నాడు నందుడు.

కొందరు మనుషులను పిలిచి, తలొక దిక్కుకూ వెదకటానికి పంపాడు. తానూ ఒకవైపు వెళ్ళాడు నందుడు.

యశోద ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో, నిస్సత్తువుగా అక్కడే వున్న పెద్ద చెట్టుమొదట్లో కూలబడి, చెట్టుకు ఆనుకుని కూర్చుంది. మనసులోని బాధంతా కళ్ళవెంట కన్నీరుగా బయటకు వస్తోంది.

కొన్నిక్షణాలు గడిచాయి. వ్రేపల్లె అంతా నిర్మానుష్యంగా మారుతోంది. విచిత్రం... వ్రేపల్లెలో వుండే కన్నయ్యను వెదకటానికి అందరూ వ్రేపల్లె బయటకు చేరుకుంటున్నారు.

అదేసమయంలో తన పొరుగున వుండే ఒకామె మంచినీటికోసం కుండ తీసుకుని, యశోద కూర్చున్న చెట్టు ప్రక్కనే గల బావి వద్దకు వచ్చింది.

చెట్టుక్రింద కూర్చున్న యశోదను చూసి, ఆశ్చర్యంగా... "ఏంటిపిన్నీ!? ఇక్కడ కూర్చున్నావెందుకు!?" అని అడిగింది.

యశోద సమాధానం చెప్పబోతుండగా తాను కూర్చున్న చెట్టు చాటునుండి చిన్నికృష్ణుడు యివతలకు వచ్చాడు.

యశోద ఆనందంతో "ఒరే కన్నా! యిప్పటిదాకా ఎక్కడికి వెళ్ళావు నాయనా!?" అని అడిగింది.

కన్నయ్య యిదేమీ పట్టించుకోకుండా– తడవ, తడవకీ తన ఎడమ పాదం వంక చూసుకుంటున్నాడు.

అది గమనించిన యశోద కూడా ఆ పాదం వంక చూసింది. ఆ పాదానికంతా బురద అంటుకుని వుంది.

యశోద ఒక్కసారిగా– "అయ్యో! అదేమిటి కన్నయ్యా!? బురదలోకి ఎందుకు దిగావు!?" అని అడిగింది.

చిన్నకన్నయ్య వెంటనే– "నేను దిగలేదమ్మా!" అన్నాడు.

యశోద అప్పుడు గమనించి, నిదానంగా ఆలోచించి "అవునూ... నేను ఇక్కడంతా చాలాసేపు వెదికానుకదా! నువ్వు కనబడలేదే! ఇప్పుడెక్కడి నుండి వచ్చావు?.. అందునా

# మచ్చల ఆవు

వ్రేపల్లెలో నివాసం వుంటున్న 'జీవకుడు' అనే వ్యక్తి రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత కర్ర సాయంతో ఆయాసపడుతూ నందుని ఇంటికి నడచి వచ్చాడు.

నందుని ఇంటిముందు నిలబడి "నందరాజా! నందరాజా!" అని గట్టిగా పిలిచాడు. నిద్రలో వున్న నందుడు, జీవకుని పిలుపుకు లేచి, బయటకు వచ్చి, చేతిలోని దీపం సహాయంతో జీవకుని వంక చూస్తూ "ఎవరదీ? ఇంతరాత్రి సమయంలో వచ్చింది ఎవరూ?" అని అడిగాడు.

"నేను నందరాజా! జీవకుడిని" ఆయాసపడుతూనే చెప్పాడు జీవకుడు.

"ఏంటి జీవకా! ఏమైంది? అలా ఆయాసపడుతున్నావు. ఆరోగ్యం బాగుండలేదా?" అడిగాడు నందుడు.

"నా ఆరోగ్యం సంగతి తరువాత..నా మచ్చల ఆవు కనపడటం లేదు. అదంటే నాకు ప్రాణం" తన్నుకు వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ చెప్పాడు జీవకుడు.

"జీవకా! ముందు నువు ఈ బల్లమీద కూర్చో" అన్నాడు నందుడు. జీవకుడు బల్లమీద కూర్చున్న తరువాత "ఆయాస పడుతున్నావు కదా! ముందు కాసిని మంచినీరు త్రాగు" అంటూ ప్రక్కగా వున్న చిన్న ముంతలోని నీటిని అందించాడు నందుడు. జీవకుడు ఆ నీటిని త్రాగిన తర్వాత "ఇక ఇప్పుడు చెప్పు..అసలేం జరిగింది?" అని అడిగాడు నందుడు.

నాకు కొద్దిగా అనారోగ్యంగా వుండటంతో–రోజూ మాదిరిగా నా ఆవుల మందతో పాటు నేను వెళ్ళకుండా ఆవులను మాత్రమే మన వ్రేపల్లె ప్రక్కనున్న అడవులలోకి పంపాను. సంధ్య వేళకు అన్నీ తిరిగివచ్చినాయి కానీ, నా మచ్చల ఆవు రాలేదు" అన్నాడు జీవకుడు.

"పడమర ప్రక్క అడవిలోకే కదా! నువు గోవులను తోలింది?" అడిగాడు నందుడు.

"అవును" సమాధానమిచ్చాడు జీవకుడు.

"అటువైపు అడవిలో క్రూర జంతువులు కూడా లేవే" సాలోచనగా అంటూ – "నీకు ఆరోగ్యం బాగా లేదన్నావు కదా! ఈ రాత్రికి విశ్రాంతి తీసుకో! రేపు వేకువ ఝామునే మనుషులను పంపుదాం" అన్నాడు నందుడు.

ఆ మాటలతో ఒక్కసారిగా బావురుమన్నాడు జీవకుడు. "నందరాజా! రేపు అనే మాట అనకండి. అది లేకపోతే నేను బ్రతకలేను... ఎలాగైనా నాకు నా మచ్చల ఆవు కావాల్సిందే" అన్నాడు జీవకుడు బాధపడుతూనే.

నందరాజుకు ఏం చేయాలో అర్థం కాలేదు. ఇంతరాత్రివేళ ఎవరిని లేపాలి? లేపినా, ఈ చీకటిలో అరణ్యంలో ఎక్కడని వెదకాలి? ఆలోచిస్తున్నాడు నందుడు.

ఇంతలో వెనుక చప్పుడు అయ్యేసరికి దీపాన్ని అటు తిప్పాడు నందుడు. ఐదు వసంతాల బాల కృష్ణుడు చీకటిలో నిలబడి వున్నాడు.

"ఏంటి కన్నయ్యా! ఎందుకు లేచావు?" అడిగాడు నందుడు ఆదుర్దాగా.

"నాన్నగారూ! వచ్చింది ఎవరు? మీరు ఎవరితో మాట్లాడు తున్నారు? ఎవరో ఏడుస్తున్నట్లుగా వినిపించి మెలకువ వచ్చింది" అన్నాడు కన్నయ్య.

"ఏం లేదురా కన్నా! మన జీవక మామయ్య వాళ్ళ మచ్చల ఆవు అడవిలోకి వెళ్ళి, తిరిగి రాలేదట. వచ్చి ఆ విషయమే చెబుతున్నాడు" అన్నాడు నందుడు.

చిన్నికన్నయ్య కొద్దిగా ముందుకు వచ్చి "మామయ్యా! నీ మచ్చల ఆవుకు ఏం పేరు పెట్టావు?" అని అడిగాడు.

అసందర్భంగా అడిగిన కృష్ణునివంక చూస్తూ నందుడు–

"కన్నయ్యా! ఈ వేళప్పుడు ఈ ప్రశ్నలేమిటి? నువ్వెళ్ళి పడుకో. చిన్నపిల్లాడివి నీకెందుకీ విషయాలన్నీ" అన్నాడు.

"అది కాదు నాన్నగారూ! ఆవులకు మనం పేర్లు పెడతాం కదా! మనం వాటిని అలాగే పిలుస్తాం కదా! అవెక్కడున్నా మనం పేరుపెట్టి పిలవగానే అవి మన దగ్గరకు వస్తుంటాయి కదా! అందుకే అడిగాను" అన్నాడు కృష్ణుడు.

"అవును కన్నయ్యా! నిజమే. నా మచ్చల ఆవుకి 'కళ్యాణి' అని పేరుపెట్టి, అలాగే పిలుస్తూ వుంటాను. ఇప్పుడు కూడా అలా పిలిచి చూస్తాను" అన్నాడు జీవకుడు.

నందుడు ఏమీ అర్థంగాక విచిత్రంగా చూడసాగాడు.

"పిలువు మామయ్యా!" అన్నాడు కృష్ణుడు.

"కళ్యాణీ..అమ్మా కళ్యాణీ" గొంతెత్తి పిలిచాడు జీవకుడు. మచ్చల ఆవు అయితే రాలేదు కానీ, చుట్టుపక్కల ఇళ్ళవారు ఈ అరుపులకు నిద్దరలేచి వీరి వద్దకు వచ్చారు.

కృష్ణుడు, జీవకుని వంక చూస్తూ "అలా కాదు మామయ్యా! ఇంకా బిగ్గరగా పిలవాలి. నేను పిలుస్తానుండు" అంటూ అడవి వైపుకు తలతిప్పి "కళ్యాణీ" అని అరిచాడు బాలకృష్ణుడు.

నందుడు కోపంగా కృష్ణుని వంక చూస్తూ "నీకంటే పెద్ద వాడైన జీవకుని కంటే నువు గట్టిగా అరవగలవా కన్నయ్యా! ఇక చాలు వూరుకో" అన్నాడు.

# దైవమిచ్చిన తీర్పు

వ్రేపల్లెలో ఒక ఇంటిలోని అన్నదమ్ముల మధ్య ఏదో చిన్నపాటి గొడవ వచ్చి, ఉమ్మడి కుటుంబమల్లా విడిపోయి బ్రతుకుదామని నిర్ణయించుకున్నారు. అయితే ఆస్తులు ఎలా పంచుకోవాలనేదాని మీద నిర్ణయం తీసుకోలేక నందరాజు వద్దకు తీర్పు కోసం వచ్చారు.

ఆ సమయంలో నందరాజు, కృష్ణుని దగ్గర కూర్చుండ బెట్టుకుని– యశోదతో ఏదో విషయం మాట్లాడుతున్నాడు.

నందరాజు వారిని కూర్చోమని చెప్పి వివరాలడిగాడు. అన్న తన వాదనను వినిపిస్తూ– "మేమిద్దరం అన్నదమ్ములం ఇన్ని సంవత్సరాలుగా కలిసే జీవించాం. మాకు కొద్దిగా పొలం, ఇరవై గోవులు వున్నాయి. మా తండ్రిగారు కాలం చేసిన మీదట వృద్ధురాలైన తల్లిని పోషిస్తూ, వ్యవసాయం చేసుకుంటున్నాం. అయితే నా భార్యకు, తమ్ముని భార్యకు మా అమ్మని చూసే విషయంలో కొద్దిగా గొడవ జరిగింది. ఒకసారి మనస్పర్థలు వచ్చిన తర్వాత కలిసి వుండటం పద్ధతి కాదనుకుని విడిపోవాలనుకుంటున్నాం.

అయితే ఆస్తులను ఎలా పంచుకోవాలనేదాని మీద మా అన్నదమ్ముల మధ్య తేడాలు వచ్చాయి. మా తమ్ముడి కంటే వ్యవసాయ పనులను నేనే ఎక్కువగా చేస్తాను. అందువలన ఎక్కువ భాగం పొలం నేను అడుగుతున్నాను. మా తమ్ముడేమో సమానంగా పంచుకుందాం అంటున్నాడు, మీరే తీర్చాలి..." అన్నాడు.

నందరాజు తమ్ముడిని కూడా వివరాలడిగాడు. అందుకు తమ్ముడు– "మా అన్న చెప్పిందంతా నిజమే రాజా" అన్నాడు.

ఇదంతా వింటున్న యశోద "అయ్యలారా! నేనొక విషయం అడగవచ్చునా!?" అన్నది.

నందునితో పాటు అందరూ ఆశ్చర్యపోయారు. యశోద అలా మధ్యలో కల్పించుకుని మాట్లాడుతుందని ఎవ్వరూ ఊహిం చలేదు. అందుకని ఎవ్వరూ మాట్లాడలేదు.

నందుడు ఆశ్చర్యం నుండి తేరుకుని "ఏ విషయం గురించి యశోదా?!" అని

అడిగాడు.

యశోద, నందుని వంక చూస్తూ "వీరిద్దరూ ఆస్తుల గురించి చెప్పారే కానీ, వృద్ధురాలైన తల్లిని ఎవరు పోషిస్తారో చెప్పలేదు" అంది.

"నిజమే కదా!" అనుకుంటూ నందుడు, అన్నదమ్ముల వంక చూశాడు.

తమ్ముడు, తమ్ముని భార్య వెంటనే-"అయ్యో! అదేమిటి నందరాజా! చిన్నతనం నుండి సాకి, పెద్ద జేసింది. ఆమె మా వద్దనే వుంటుంది" అన్నారు.

అన్న,అన్న భార్య ఏమీ మాట్లాడలేదు. నందుడు వారివంక చూస్తూ "కేవలం వ్యవసాయపు పనులు ఎక్కువగా చేసినంత మాత్రాన, నీకు ఎక్కువ పొలం కావాలని అడిగావు. తల్లి విషయం మాత్రం మాట్లాడ లేదు. నీ తమ్ముడు తల్లిని పోషిస్తానంటు న్నాడు. అయినా ఎక్కువ భాగం అడగకుండా సమానంగా పంచమంటున్నాడు. నువ్వు కూడా ధర్మం ఆలోచించు" అన్నాడు.

కొద్దిసేపు అక్కడి వాతావరణం గంభీరంగా మారింది. నందుడు ఏమి చెప్పాలా? అని ఆలోచిస్తు న్నాడు. యశోద ఆసక్తిగా నందుని వంక చూస్తోంది.

ఇదంతా గమనిస్తున్న కృష్ణుడు, "నాన్నగారూ! నేను తీర్పు చెప్పనా!!" అని అడిగాడు.

యశోద విచిత్రంగా చూసింది కృష్ణుని వంక.

నందుడు నవ్వుతూ- "కన్నయ్యా! తీర్పు చెప్పటమంటే- పిల్లల ఆటకాదు నాన్నా! ఇవి జీవితాలకు సంబంధించిన విష యాలు. నీలాంటి ఐదు సంవత్సరాల వయస్సున్న పిల్లలు చెప్పేవి కావు" అన్నాడు.

వెంటనే తమ్ముడు నందరాజుకు నమస్కరిస్తూ- "నందరాజా! పిల్లలు దేవునితో సమానం ఆ దేవుడే తీర్పు చెబుతానంటే కాదనటం ఎలాగూ? కన్నయ్య చెప్పే తీర్పుకు నేను కట్టుబడి వుంటాను" అన్నాడు.

యశోదానందులు ఏదో అనబోయేంతలో- అన్నయ్య కూడా అందుకు ఒప్పు కున్నాడు.

నందుడు కన్నయ్యను నివారించబోయాడు. యశోద నోట మాటరాక శిల్పంలా నిలబడిపోయింది.

కృష్ణుడు కూర్చున్న చోటు నుండి లేచి-"మీకు ఒక్కటే ఇల్లు కదా!" అని అడిగాడు.

అన్నదమ్ములిద్దరూ అవునని సమాధాన మిచ్చారు.

"అయితే నువు పెద్దవాడివి కాబట్టి ఆ ఇల్లు తీసేసుకో. మీ తమ్ముడు ఆయన కుటుంబంతో- మీ అమ్మని తీసుకుని- మర్రిమాను దగ్గరలో వున్న పాడుబడిన ఇంటిలోకి వెళతాడు. ఆ ఇల్లు వాడక, పాడుబడిపోయింది. ఆ ఇంటి యజమాని వేరే చోటికి, ఆ ఇంటిని వదిలేసి వెళ్ళిపోయాడు కదా! దానిని మీ తమ్ముడు సొంతం చేసుకుంటాడు.

# స్వధర్మం

**'క్షణప్రభుడు'** అనే వ్యక్తి జీవితంలో బాగా దెబ్బ తిని, అన్ని విధాలా నష్టపోయి, కట్టుబట్టలతో దేశ సంచారం చేయసాగాడు.

అలా వెళుతున్న క్షణప్రభుడు ఒకనాడు బృందావనం ప్రక్కనే గల యమునానదిలో దాహం తీర్చుకుంటూ వుండగా, ఒక గోవుల కాపరి అక్కడికి వచ్చాడు.

ఆ గోవుల కాపరి, క్షణప్రభుని వంకచూసి– "మీరెవరు? మా కన్నయ్యను చూడటానికి వచ్చారా? మీదేవూరు?" అని అడిగాడు.

క్షణప్రభునికి ఏమీ అర్థం కాలేదు. తేరిపార ఆ గోపబాలకుని వంకచూసి, "కన్నయ్య ఎవరు? అసలిక్కడ ఏదైనా వూరు వుందా?" అని అడిగాడు.

"మేం బృందావనంలో వుంటాం. చాలామంది క్రొత్త క్రొత్తవారు మా కన్నయ్యను చూడటానికి వస్తూవుంటారు. మీరూ అందుకే వచ్చారేమో అనుకుని అలా అడిగాను" అన్నాడు గోపబాలకుడు.

'ఆ కన్నయ్య ఎవరో? కొత్తవారు ఆయనను చూడటానికి ఎందుకు వస్తున్నారో' అర్థం కాలేదు క్షణప్రభునకు.

అదే అడిగాడు క్షణప్రభుడు ఆ కాపరిని.

"ఏమో!? నాకు మాత్రం ఏంతెలుసు? అందరూ మా కన్నయ్యను దేవుడు– అంటారు తెల్సా!?" అన్నాడా బాలకుడు.

క్షణప్రభునిలో ఆశ చిగురించింది. ఆ కన్నయ్య ఎవరో తాపసో, మునో అయి వుంటాడు. నా ఈ పరిస్థితికి పరిష్కారం ఏమన్నా చెబుతాడేమో అనుకుని...ఆ గోప బాలకునితో–

"నేను కూడా మీ కన్నయ్య గారిని చూడవచ్చా?!" అని అన్నాడు.

ఆ గోపబాలకుడు ఒకక్షణం క్షణప్రభునివంక చూసి "ఆ! చూడచ్చు.. అవిగో ఆ కనబడే చెట్ల మధ్యలో కొద్దిగా లోపలకు వెళితే అక్కడే వున్నాడు కన్నయ్య" అని ఏదో పాట పాడుకుంటూ ముందుకు వెళ్ళిపోయాడు.

క్షణప్రభుడు వెంటనే యమునానదిలోకి దిగి, స్నానం చేసి, కన్నయ్యను చూడటానికి బృందావనంలో చెట్లమధ్యకు నడిచాడు.

కొద్ది దూరం పోగానే కొందరు గోపకాంతలు ఒక బాలకుని చుట్టూ నృత్యం చేస్తూ, పాటలు పాడటం క్షణప్రభుని కంటబడింది.

పరీక్షగా ఆ బాలుని వంక చూశాడు క్షణప్రభుడు. సుమారు ఎనిమిది వసంతాల

వాడు. నల్లనివాడు పద్మనయనమ్ములవాడు. మెడలో చెంగల్వపూదండ. పసుపువన్నె పట్టుగుడ్డలు, కస్తూరి తిలకం, చేతిలో పిల్లనగ్రోవి...ఆకర్షణీయమైన రూపం... క్షణప్రభుడు వారి దగ్గరగా వెళ్ళాడు. గోపకాంతలు నృత్యగానాదులను ఆపి, క్షణప్రభుని వంక చూశారు.

క్షణప్రభుడు వారికి నమస్కరించి, "అమ్మలారా! నన్ను క్షణప్రభుడు అంటారు. చాలా దూరప్రాంతం నుండి వస్తున్నాను. ఇక్కడెవరో 'కన్నయ్య' అనే తాపసి వున్నారట. వారెక్కడ వున్నారో చెబితే నేను వెళ్ళి చూస్తాను" అన్నాడు.

ఆ గోపకాంతలకు ఒక్క క్షణంపాటు అతనేమి అడుగుతున్నాడో అర్థం కాలేదు. అర్థమైన తర్వాత ఒకరి మొహాలు ఒకరు చూసుకుని ఫక్కున అందరూ ఒకేసారి నవ్వేశారు.

క్షణప్రభుడు విచిత్రంగా వారి వంక చూశాడు.

పిల్లనగ్రోవి పట్టుకున్న బాలకుడు ముందుకు వచ్చి "నేనే కన్నయ్యను... కానీ తాపసిని కాను.." అన్నాడు.

క్షణప్రభుడు ఆశ్చర్యంగా కన్నయ్య వంక చూసి, నోట మాట రాక నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

తన ఆశ, అడియాశే అయింది. కన్నయ్య తాపసేమో–నా సమస్యకి పరిష్కారం చెబుతాడేమోననుకున్నాడు. ఈ బాలకుడా కన్నయ్య? ఈ బాలకుడిని చూడటానికేనా క్రొత్త క్రొత్తవారు వచ్చేది ఆలోచిస్తున్నాడు క్షణప్రభుడు.

"అవును నన్ను చూడటానికే వచ్చేది" అన్నాడు కన్నయ్య.

అదిరిపడ్డాడు క్షణప్రభుడు. తనమనస్సులోని మాటను ఎలా చెప్పగలిగాడు? అనుకున్నాడు.

"మీరు సమస్య చెప్పలేదు కదా! నేనెలా పరిష్కారం చెప్పగలను?" అన్నాడు మరలా కన్నయ్య.

క్షణప్రభుడు ఇక ఆలోచించలేదు. తన ఆలోచనలను ఇంత స్పష్టంగా చెప్పగలుగుతున్న ఈ బాలకుడు సామాన్యుడు కాదు– అనుకుని రెండుచేతులూ ఎత్తి నమస్కరించాడు.

కన్నయ్య నవ్వుతూ–"మీరు పుట్టుకతో క్షత్రియులు. రాచకొలువు చేయటానికి నిరాకరించి, ఎక్కువగా ధనం సంపాదించాలనే ఆశతో వర్తకం చేశారు. దానివలన మీరు బాగా నష్టపోయారు. మీ భార్యాపిల్లలను వదిలేసి, ఇలా తిరుగుతున్నారు. మీరు స్వధర్మాన్ని మరిచారు" అన్నాడు.

క్షణప్రభుడు ఆశ్చర్యంగా కన్నయ్యవంక చూస్తూ "స్వధర్మం అంటే?" అని అడిగాడు.

కన్నయ్య చిన్నగా నవ్వి "ప్రతి జీవికీ పుట్టుకతోనే, దాని ధర్మం కూడా పుడుతుంది"

# శ్రీకృష్ణతత్వమ్-స్థిరమైన చిత్తమ్

బృందావనం-

శ్రీకృష్ణుడు, బలరాముడు కలిసి నడిచి వెళుతున్నారు.

ఇద్దరూ మౌనంగా కొద్ది దూరం నడిచిన పిదప-బలరాముడు కృష్ణుని వంక చూసి- "కృష్ణా! ఈ రోజెందుకో ఉదాసీనంగా వున్నావు?" అని అడిగాడు.

అందుకు కృష్ణుడు నవ్వి-"నీకు తెలియందే ముందన్నయ్యా? రేపు అక్రూరులవారు వచ్చి మనల్ని మధురకు - కంసమామ వద్దకు తీసుకుని వెళతారు" అన్నాడు.

"అవును మరి...కంసుని వధించే సమయం ఆసన్నమైంది" అన్నాడు బలరాముడు.

"నేనిప్పుడు రాధ గురించి ఆలోచిస్తున్నా నన్నయ్యా!" అన్నాడు శ్రీకృష్ణుడు.

బలరాముడికి అర్థం కాలేదు. "భవిష్యత్ మనిద్దరికీ తెలుసు. అయినా దానిని బయటకు చెప్పరాదు. మరి రాధకు కంస వధ గురించి ఎందుకు చెప్పాలనుకుంటు న్నావు?" అడిగాడు బలరాముడు.

"అన్నయ్యా! రాధాతత్వమ్ నీకు తెలీదు కదా! అంతేకాదు, ఇప్పుడు రాధ అదిగో ఆ చెట్టుక్రింద కూర్చుని వుంది. ఆమె మనస్తత్వాన్ని కూడా అర్థం చేసుకో మరి...ఆc ..ఇంకొకమాట నువ్విక్కడే ఆగు.. నేను అటు నుండి రాధ ముందుకు వెళతాను.. మా ఇద్దరి మధ్య జరిగే సంభాషణ విను" అన్నాడు కృష్ణుడు.

బలరాముడు అక్కడే ఆగిపోయాడు. కృష్ణుడు చుట్టూ తిరిగి వెళ్ళి రాధ ముందు నిలబడ్డాడు.

రాధ నిర్వికారంగా కూర్చుని వుంది. కృష్ణుడిని చూసింది.

"కృష్ణా! రేపు నువు మధురకు వెళ్లాల్సిందేనా?" అడిగింది రాధ.

బలరాముడికి ఆ మాటలు స్పష్టంగా వినబడ్డాయి. నివ్వెర పోయాడు. రాధకు ఈ విషయం తెలిసినందుకు.

శ్రీకృష్ణుడు నవ్వుతూ రాధ వంక చూసి- "నీకెవరు చెప్పారు?" అని అడిగాడు.

రాధ చిన్నగా నవ్వి-"నువ్వు నేను ఒక్కటే కదా కృష్ణా. నీ మనసు నాకు తెలుసు. నా మనసేమిటో నీకూ తెలుసు. ఇక మన మధ్య తెలియని విషయాలేముంటాయి?" అన్నది.

"రాధా..'నేను' అనే మాట వాడుతున్నావు.అంటే నువ్వేనా?" అడిగాడు కృష్ణుడు.

రాధ పెద్దగా నవ్వి "ఈ దేహం నేనెట్లా అవుతాను?" అంది.

"మరి..నేను..అంటే?" అన్నాడు కృష్ణుడు.

"నేను–నేనే..అలాగే నువ్వూ నేనే.." అంది రాధ.

శ్రీకృష్ణుడు పెద్దగా నవ్వాడు. బలరాముడికి ఏమీ అర్థంగాక విచిత్రంగా చూడ సాగాడు.

"మరి అలా అయితే..రేపు నేను మధురకు వెళ్లిపోతే నువ్వు ఏంచేయాలో తెల్సా?" అడిగాడు కృష్ణుడు.

తెలియదన్నట్లుగా తల వూపింది రాధ.

"నువ్వు చేయ వలసిందల్లా నిశ్చలంగా వుండటం. అదే ఆత్మస్థితి. నీ సహజ స్వభావం" అన్నాడు కృష్ణుడు.

వెంటనే రాధ "అప్పుడు జరగబోయేదేమిటో తెల్సా?" అని అడిగింది.

"ఉహూ!" అన్నాడు కృష్ణుడు.

ఆ స్థితిలో మనసు సంశయాలనుండి స్వేచ్ఛను పొందుతుంది. ఆ స్థితిలో వున్న నాకు జరిగే సంఘటనలకు, జరగవచ్చు అనే ఆశలకు మధ్య వూగిసలాడే పరిస్థితే వుండదు" అంది రాధ.

"అవును.. అప్పుడు నువ్వు నువ్వుగానే వుంటావు. రాగ, ద్వేషాలు లేకుండా ఏ పనయినా చేయగలుగుతావు" అన్నాడు కృష్ణుడు.

బలరాముడికి అంతా అయోమయంగా వుంది.

"ఏ పని అయినా అలాగే చేయగలుగుతానా?" అడిగింది రాధ.

"అవును..అంతే..!" అన్నాడు కృష్ణుడు.

"పొరపాటు పడుతున్నావు కృష్ణా. ఎందుకంటే నేను ఈ బృందావనంలో రోజూ నీకోసం వేచి చూడటం అనేది– రాగద్వేషాలు లేకుండా చేయడం లేదు. నువు పురుషుడివి, నేను ప్రకృతిని..అర్థం చేసుకో" అంది రాధ.

"కావచ్చు..కానీ 'వియోగాన్ని' కూడా నిదానంగా, నిశ్చ లంగా అనుభవించగలగాలి కదా!" అన్నాడు కృష్ణుడు.

రాధ మాట్లాడలేదు. అది గమనించిన కృష్ణుడు తిరిగి రాధతో– "వియోగాన్ని అనుభవించటానికి స్థిరమైన మనస్సు కావాలి. స్థిరమైన అంటే రాగద్వేషాలు, ఇష్టం, అయిష్టం లాంటివి వుండకూడదు మరి" అన్నాడు.

"సరే కృష్ణా! నువు ఎందుకు వెళుతున్నావో నాకు అనవసరం. ఎందుకంటే..నువు అక్కడకి వెళ్లి చేయబోయే పని నాకు సంబంధించింది కాదు. దానిలో నా ప్రమేయం వుండకపోవచ్చు. కానీ, నువు నాకు రోజూ కనబడటం అనేది నీకూ నాకూ సంబంధించింది. దానిలో నా ప్రమేయం తప్పనిసరి" అంది రాధ.

"మరి ఇందాక నువ్వు నువ్వే నేనూ నువ్వే..అన్నావు కదా! అలాంటప్పుడు సంబంధాలు–ప్రమేయాలతో పనేముంది?" అడిగాడు కృష్ణుడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kannayya+Kathalu**

* * *